పరిశుభ్రత అందరి బాధ్యత

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న మున్సిపాలిటీ కమిషనర్ వెంకటగోపాల్

మేడ్చల్, జూన్ 3: పరిశుభ్రత అందరి బాధ్యత అని తూం కుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. 100 రోజుల కార్యక్రమంలో భాగంగా తూంకుంట పురపాలక సంఘం పరిధిలోని 7 వ వార్డులోని ద్వారకాపురి, సాయినగర్ కాలనీల్లో మంగళవారం కమిషనర్, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ పరిరక్షణకు కోసం ప్రజలు తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ కాలనీ అసోసియేషన్ల సభ్యులు, మెప్మా ఆర్పీలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, జూన్ 3 : అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ జె. ప్రభుదాస్ అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌య రోడ్ నెం. 10లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు ఎస్. వాసు, ఆర్. మధు, కె. భీష్మాచారి, కె. శ్రీనివాసాచారి, అరుణ్, ఎస్. రవి, పి. శ్రీకాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

అర్తి(ఫైల్)

జవహర్‌నగర్, జూన్ 3: బాలాజీనగర్‌లో ఓ మహిళ అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ బాలాజీనగర్‌లో గాయత్రి చౌహాన్ ముగ్గురు కుమార్తెలతో కలిసి నివసిస్తున్నారు. ఆమె పెద్ద కూతురు ఆర్తి(27) ఈనెల 2న ఇంటి నుంచి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో ఆర్తి ఆచూకీ వెతికిన సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భూ భారతిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి



ఘట్‌కేసర్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి భూసమస్యపై వినతి పత్రం అందజేస్తున్న స్థానిక మహిళ

ఘట్‌కేసర్,జూన్ 3: భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించటంతో పాటు భూ సమస్యలను సత్వరం పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణ, ఎదులాబాద్‌లో మంగళవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ భారతి చట్టం వల్ల భూ యజమానికి భూదార్ కార్డుతో పాటు భూసక్ష, భూ హక్కులు, భూసమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు .ఈ సదస్సును వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని అడిషనల్ కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్,తహసీల్దార్ రజిని, డీటీరాజేందర్, ఆర్ఐలు కావ్య, సాయిరాం, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మేడ్చల్ రూరల్ : రెవెన్యూ సదస్సులను సక్రమంగా నిర్వహించి ప్రజల భూ సమస్యలను పరిష్కరించాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి సూచించారు. మేడ్చల్ రెవెన్యూ మండల పరిధిలోని కోనాయిపల్లి, మునిరాబాద్ గ్రామాల్లో మంగళవారం అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మునీరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆర్డీవో సందర్శించి పరిశీలించారు. మునీరాబాద్ గ్రామంలో 5 మంది, కోనాయిపల్లిలో ఇద్దరు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డీఏఓ సుజాత, ఇన్‌చార్జి తహసీల్దార్ సునీల్ కుమార్, సిబ్బంది, నాయకులు,ప్రజలు ఉన్నారు.

మేడ్చల్: శామీర్‌పేట మండలం పోతాయిపల్లి, యాదారం, మూడుచింతలపల్లి మండలం మూడుచింతలపల్లి, చిన్న పర్వతాపూర్, నాగిశెట్టిపల్లిలో మంగళవారం రెవెన్యూ సదస్సులు జరిగాయి.ఆయా గ్రామాల్లో నిర్వహించిన సదస్సులకు రైతుల నుంచి 84 దరఖాస్తులు వచ్చాయి. తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో సదస్సులు జరిగాయి. పోతాయిపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మునిరాబాద్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వివరాలను పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకటఉపేందర్‌రెడ్డి

నేడు రెవెన్యూ సదస్సులు

పోచారం,జూన్3: భూసమస్యల పరిష్కారానికి ఘట్‌కేసర్ మండల రెవెన్యూ గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ డి.ఎస్ .రజిని తెలిపారు.ఈనెల 4న పోచారం మున్సిపాలిటీలోని గ్రామాలైన చౌదరిగూడ, కొర్రెముల,వెంకటాపురం గ్రామాల రైతులకు సంబంధించిన భూ సమస్యలు ఉంటే భూభారతి చట్టం ద్వారా సదస్సులు నిర్వహించి అధికారులు పరిష్కరిస్తారని ఆమె తెలిపారు.కొర్రెముల పాత పంచాయతీ కార్యాలయం వద్ద జరిగే సదస్సులో పాల్గొని దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4గంటల వరకు భూ సమస్యల పై అధికారులు రైతుల నుంచి దరఖాస్తులను తీసుకుంటారని తహసీల్దార్ రజిని వివరించారు.వెంకటాపురం,చౌదరిగూడ,కొర్రెముల గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే మర్రి

వెంకటాపురం డివిజన్ బ్యాంక్ కాలనీలో నీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 3: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బ్యాంక్ కాలనీలో రూ.14 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అశోక్‌నగర్‌లో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా భవన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాఅనిల్ కిశోర్, అనిల్ కిశోర్, శివ శంకర్ రెడ్డి, గోపాల్ అనిల్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, సయ్యద్ మోసిన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు చిత్రపటం బహూకరణ

రామంతాపూర్,జూన్ 3 : సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆమర అభిమాని ఎండీ రహమాన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు ఆయన చిత్రపటాన్ని బహూకరించారు.అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, రాకేష్, చందు నాయక్, దేవేందర్, చింటు, రాజేష్, పవన్, రాహుల్, సాయి కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు చిత్ర పటం ఇస్తున్న అభిమాని రెహమాన్.

ఘనంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదినం

మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలక్ష్మారెడ్డి

ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని రౌండ్ బిల్డింగ్ వద్ద వేడుకలు

రామంతాపూర్, జూన్ 3 : మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్ బస్టాప్ వద్ద హరీశ్‌రావు అభిమాని నవీన్ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ల చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, దుడిమెట్ల బాలరాజు,మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, హబ్సిగూడ డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని రౌండ్ బిల్డింగ్ వద్ద డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్‌రెడితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు సోమశేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హబ్సిగూడ డివిజన్ వెంకటరెడ్డి నగర్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.

చెక్‌పోస్టు పరిశీలన

కీసర, జూన్ 3: వాహనాల తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. కీసరగుట్ట కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును మంగళవారం కీసర సీఐ శ్రీనివాస్ పరిశీలించారు. వాహనాల తనిఖీ రికార్డులను పరిశీలించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL. JUDICIAL MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI COURTS, UPPAL AT L.B. NAGAR
O.S.No. 329 of 2024

Between:
Canara Bank, Peerzadiguda Branch, Medchal-Malkajgiri ...Plaintiff
And
Mr. Shaik Muneer and another
...Defendants

To
1. Mr. Shaik Muneer s/o Late Shaik Abdul Raheem, aged about 60 years, Occ: Business, R/o Plot No. 14, Sai Nagar, Chenna Reddy Colony Old Village, Peerzadiguda, Malkajgiri Dist-500039. Ph No: 9948710785.
2. Mr. Mohd Hyder S/o Mohd Hassan Miya, aged about 49 years, Occ: Business, R/o Mohammadi Masjid Lane, Main Road, Peerzadiguda, Malkajgiri Dist-500039. Ph No: 9346371021.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs. 4,18,926/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **24th July, 2025, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
Sd/- VENU GOPALA RAO, Advocate
1-2-234/2/1, Plot No. 2/P, Road No. 4, SRL Colony, Kothapet, Hyderabad,
9849264568.

దళితుల ల్యాండ్ ఫూలింగ్ సమస్యను పరిష్కరించండి

మంత్రికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వినతి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

బోడుప్పల్,జూన్3: అపరిష్కృతంగా మిగిలిపోయిన బోడుప్పల్ దళితుల ల్యాండ్ ఫూలింగ్ సమస్యను పరిష్కరించాలని ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ, మేడ్చల్ ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కోరారు. బోడుప్పల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 63/2 నుంచి 63/25 లోని 336 ఎకరాల దళితుల వ్యవసాయ భూమిని ల్యాండ్ ఫూలింగ్ కింద అభివృద్ధి చేసి దళితులకు ఎకరాకు 600 చదరపు గజాల స్థలాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు ల్యాండ్ ఫూలింగ్ కింద అభివృద్ధి చేయాల్సిన భూమిలో న్యాయపరమైన సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించి దళితులకు ఎకరాకు 600 చదరపు గజాల స్థలాన్ని ఇవ్వాల్సిందిగా హెచ్‌ఎండీఏ కమిషనర్, కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, దళిత నాయకులు కృష్ణ, నర్సింహ, విజయ్, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ

రాయిలాపూర్ రైతు వేదికలో విత్తనాలు అందజేస్తున్న శాస్త్రవేత్త లావణ్య, ఏవో అర్చన, పీఏసీఎస్ చైర్మన్‌లు రణదీప్ రెడ్డి, సురేశ్ రెడ్డి తదితరులు

మేడ్చల్, జూన్ 3 : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో ఉత్పత్తి చేసిన నాణ్యమైన వరి విత్తనాలను మంగళవారంఎంపిక చేసిన రైతులకు వ్యవసాయ అధికారులు అందజేశారు. పూడూరు, రాయిలాపూర్ రైతు వేదికల్లో ఎంటీయూ 1010 విత్తన బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ లావణ్య, ఏవో అర్చన, ఏఈవోలు తేజస్విని, సుమిత, పీఏసీఎల్ చైర్మన్లు రణదీప్ రెడ్డి, సురేశ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే శామీర్‌పేట మండలంలో ఉన్న 15 రెవెన్యూ గ్రామాల్లో ఎంపిక చేసిన 45 మంది రైతులకు ఆలియాబాద్‌లోని రైతు వేదికలో నాణ్యమైన వరి విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త అనురాధ, ఏవో రమేశ్, ఏఈవోలు రవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కీసర: ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ సూచించారు. కీసరలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనంరైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో MTU1010రకం 10 కిలోల బ్యాగ్‌ను పంపిణీ చేశారు.కార్యక్రమంలో పీజేజే ఏయూ వ్యవసాయ శాస్త్రవేత్త శివాణి, ఏడీఏ వెంకట్రాంరెడ్డి, ఏవో మాధవిలత, ఏఓకృష్ణ వేణి, ఏఈఓలు వందన, రాజ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణుగోపాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కారుల నాచారం జేఏసీ కన్వీనర్‌గా విజయ్‌కుమార్

రామంతాపూర్,జూన్ 3 : తెలంగాణ ఉద్యమ కారుల నాచారం జేఏసీ కన్వీనర్‌గా విజయ్ కుమార్, కోకన్వీనర్‌గా గద్ద యుగంధర్‌లను నియమిస్తూ జేఏసీ ఫౌండర్ చైర్మన్ నల్ల రాధాకృష్ణ మంగళశారం ఉత్తర్వులు జారీ చేశారు. నాచారం డివిజన్‌లో 2009 నుంచి 2014 వరకు పనిచేసిన తెలంగాణ ఉద్యమకారుల తోకలిసి సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు అంజి,భాస్కర్ గౌడ్,క్రిష్ణ,రాజుగౌడ్,మధు,అశోక్,కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వర్షాకాలంలో ఇబ్బందులు కలుగకుండా చర్యలు

చిల్కానగర్‌లో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.

మల్లాపూర్, జూన్ 3: రానున్న వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ అన్నారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి 25వ తేదీ వరకు ముందస్తు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని గ్రేటర్ హైదరాబాద్ సర్కిళ్లలో చేపట్టారు. అందులో భాగంగా కాప్రా సర్కిల్ గాంధీనగర్‌లో మంగళవారం డీసీ జగన్, కార్పొరేటర్ స్వర్ణరాజ్‌తో కలిసి స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్, ప్రతి కాలనీల్లో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, అశోక్ కాలనీ, ఈశ్వరిపురి, నిర్మల్‌నగర్, సాకేత్, సాయిబాబానగర్, వంపుగూడ, కాలనీలలో చెత్తను తొగించి నాలాల్లో పడేసిన డిబ్రిస్‌ను తొలగించడంతో పాటు దోమల నివారణపై స్ప్రే చేశారు. కార్పొరేటర్ స్వర్ణరాజ్ మాట్లాడుతూ కాలనీవాసులు తమ ఇండ్ల నుంచి చెత్తను తీసుకువచ్చి ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త ఆటోల్లో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ హెల్త్ అధికారి మధుసూదన్, శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, ఏఈ ఎంటమాలజీ రమేష్, అజయ్, రాంకీ సంస్థ అధికారులు 200 మంది పారిశుధ్య సిబ్బంది, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్

రామంతాపూర్,జూన్ 3: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిలుకానగర్ డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని డీఈ చందన, ఎంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి ,శానిటేషన్ సిబ్బందితో కలిసి మంగళవారం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు కొండల్ రెడ్డి, బలరాం, ప్రవీణ్, శ్యామ్ మల్లికార్జున్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ చారి, తదితరులు పాల్గొన్నారు.

చెత్త, వ్యర్థాలు, మట్టిని తొలగించాలి

నాలాలోని చెత్త, వ్యర్థాలను పరిశీలిస్తున్న చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి తదితరులు

చర్లపల్లి, జూన్ 3 : కాప్రా చెరువు నుంచి నాగారం చెరువుకు వెళ్లే నాలాలోని పూడిక తీసిన మట్టి, వ్యర్థాలు, చెత్తను తొలగించి నాలా పక్కన వేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీనగర్, మారుతినగర్ తదితర ప్రాంతాల్లో వేసిన మట్టి, వ్యర్థాలు, చెత్తను సీసీఎస్ ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాలోని చెత్త, వ్యర్థాలను సదరు కాంట్రాక్టర్ తొలగించి నాలా పక్కనే పారవేయడంతో తిరిగి వ్యర్థాలు నాలాలో పడుతున్నాయన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు దృష్టి సారించి మట్టి, చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు అదృశ్యం

పోచారం,జూన్3: పోచారం పోలీస్టేషన్ పరిధి లోని యంనంపేట్ నవదుర్గ కాలనీలో ఉన్న అనా ధాశ్రమం నుంచి మహిళ తప్పిపోయిన ఘటన మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మేరీ(24) సంవత్సరాల మహిళను పది సం వత్సరాల క్రితం కుషాయిగూడ పోలీసులు ఇక్కడి అనాధాశ్రమంలో చేర్పించారు. అప్పటి నుంచి ఆమె ఆశ్రమంలోనే ఉంటుంది. ఆమెకు మాటలు రావు,చెవులు వినిపించవు.ఉన్నటుండి ఈనెల 2న ఎవరికి చెప్పకుండా ఆశ్రమం నుంచి వెళ్లిపోవ డం తో నిర్వాహకులు వెతికినా ఫలితం లేదు. దీంతో వారు పోచారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళ పసుపు రంగు టాప్,నల్ల ప్యాంట్ ధరించిం దని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

పోచారం పోలీస్టేషన్ పరిధిలోని అన్నోజిగూడలో నివాసం ఉంటున్న అరుణ్ కుమార్ (26) డిగ్రీ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటున్నాడు. గతనెల 8న రాత్రి ఇంటినుంచి వెళ్ళిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు వెతికినా లాభం లేకపోయింది. ఫోన్ చేయడంతో తిరిగి ఇంటికి వస్తానని చెప్పి నెల కావస్తున్నా తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోచారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డిగ్రీ కోర్సుల ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, ఫలితాలను తమ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. మార్కుల మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ఫలితాల రీరివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.500 చొప్పున చెల్లించి ఈ నెల 9వ తేదీలోగా, రూ.200 అపరాధ రుసుంతో 11వ తేదీ వరకు టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ. 1000 చొప్పున చెల్లించి ఈ నెల 11వ తేదీ వరకు తమ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరణ

మేడ్చల్,జూన్ 3: ఈనెల 5న జరుగనున్న పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రతి ఏటా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో హరిప్రియ, ఏవో రామ్మోహన్, హాయక పర్యావరణ శాస్త్రవేత్త జి. లింగయ్య పాల్గొన్నారు.

వార్డుల పునర్విభజన

మేడ్చల్, జూన్ 3: అలియాబాద్ పురపాలక సంఘం వార్డుల పునర్విభజన చేశారు. మొత్తం 20 వార్డులుగా డ్రాఫ్ట్ ప్రతిపాదనలు తయారు చేసి అలియాబాద్ పురపాలక సంఘం నోటీస్ బోర్డుపై ఉంచారు. ఈ ప్రతిపాదనలపై ఏవైనా ఆక్షేపణలు ఉంటే ఈనెల 5వ తేదీ నుంచి 11 వరకు రాత పూర్వకంగా పురపాలక సంఘం కార్యాలయంలో తెలిజేయాలనికమిషనర్ చంద్రశేఖర్ సూచించారు.

కీసర ఓఆర్ఆర్ వరకు మెట్రోరైల్ పనులు చేపట్టాలి

చర్లపల్లి, జూన్ 3: తార్నాక నుంచి కీసర ఓఆర్ఆర్ వరకు మెట్రోరైలు పనులు త్వర గా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్‌కు బీజేపీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ హామీ ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉన్నారు.

అమ్మవారి ఆలయానికి విరాళం

మల్లాపూర్, జూన్ 3 : మౌలాలి హౌసింగ్ బోర్డు డివిజన్ కస్తూరిబానగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు సంఘ సేవకుడు వంజరి ప్రవీణ్ కరిపే తన కూతురు ప్రణామ్య చేతుల మీదుగా మంగళవారం రూ. 21000 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు కృష్ణ, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

బీఈ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఏసీటీఈ) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈ నెల 13వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుంతో 17వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.